క్లుప్తంగా

అర్హులు సద్వినియోగం చేసుకోవాలి



అలంపూర్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. కర్నూల్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే అందజేశారు. మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామానికి చెందిన బోయ వెంకటేశ్వర్లుకు రూ.9000, ఎర్రవల్లి మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన అశోక్ నాయుడుకు రూ.18 వేలు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, పరుశురాం, ఇంతియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం

మానవపాడు: మండల కేంద్రంలో ఈదమ్మ పండుగ సందర్భంగా మంగళవారం ఎద్దుల బండలాగుడు పోటీలు రైతు సంఘం అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. మొదటి బహుమతి రూ. 50వేలు, రెండో బహుమతి రూ.40 వేలు, మూడవ బహుమతి రూ.30వేలు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్య క్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు అయ్యన్న, మురళీధర్ రెడ్డి, సాయిబాబా, భీమేశ్వర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

9మంది పేకాటరాయుళ్ల అరెస్ట్



శాంతినగర్: పేకాట ఆడుతూ పట్టుబడిన 9 మందిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్‌ఐ నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి శాంతినగర్‌లోని ఎస్‌ఎల్‌ఆర్ కాంప్లెక్స్‌లో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో సిబ్బందితో కలిసి దాడి చేసినట్లు పేర్కొన్నారు. 9 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.46,850 నగదు, 9 సెల్‌ఫోన్లు, 3 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

మల్దకల్: గర్భిణులు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగరాణి సూచించారు. మంగళవారం మండలంలోని సద్దలోనిపల్లి, ఎల్కూరు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న పోషణ పక్షోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

ఉండవెల్లి: మండలంలోని కంచుపాడు రేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మొక్కులు తీర్చుకొని నైవేద్యాలు సమర్పించారు. భక్తుల అధిక సంఖ్యలో రావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. ఈ సందర్భంగా వాహనదారులు ఆలయ కమిటీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

నేడు అవగాహన సదస్సు

కేటీదొడ్డి: మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ హరికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు ముఖ్య అతిథిగా కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరవనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతు సంఘాల నాయకులు,రైతులు పాల్గొనాలని కోరారు.

'ఉపాధి' పనులు సద్వినియోగం చేసుకోవాలి

మల్దకల్: గ్రామీణ ఉపాధి హామీ పనులను జాబుకార్డు ఉన్న కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి, ఎంపీఓ రాజశేఖర్ సూచించారు. మంగళవారం మండలంలోని పాల్వాయి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఖాజామీర్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నెల పూజ

శాంతినగర్: వడ్డేపల్లి మండల పరిధిలోని తనగల గ్రామంలో ఉసేన్ సాహెబ్ తాత నెల పూజ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు, శిష్యులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మెరిసిన గ్రామీణ కుసుమాలు



నర్సమ్మ 973(బైపీసీ)



సురేష్ 439(ఎంపీసీ)



ఉషారాణి 463 (ఎంపీహెచ్‌డబ్ల్యూ)



ధృవతార 930(ఎంపీసీ)



బాలరాజు 984 (ఎంపీసీ)



ఉమామహేశ్వరి 458 (ఎంపీహెచ్‌డబ్ల్యూ)

సాక్షి, నెట్‌వర్క్: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలు, కేజీబీవీలు, మోడల్ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు సత్తా చాటారు.

« అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 90 మంది విద్యార్థులు పరీ క్షలు రాయగా 28 మంది విద్యార్థుల పాసవ్వగా 62 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ఇంటర్ మొద టి సంవత్సరం ఇంగ్లిష్ మీడియం బైపీసీలో అమీన తబ్సుమ్ 433 మార్కులు సాధించింది. రెండో సంవత్సరం ఇంగ్లిష్ మీడియం బైపీసీలో అఫ్రీన్ 952 మార్కులు సాధించింది.

కామర్స్‌లో సత్తా చాటిన విద్యార్థి

మున్సిపాలిటికి చెందిన బీ. గణేష్ సీఈసీ రెండో కామర్స్ సబ్జెక్టులో 99 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చాడు.

« ధరూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మొత్తం 177 మంది విద్యార్థులకు గాను 137 మంది విద్యార్థులు (77 శాతం) ఉత్తీర్ణత సాధించిట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో డి.నర్సమ్మ 973 మార్కులు సాధించింది. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో సురేష్ 439 మార్కులు సాధించాడు.

« మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 82శాతం ఉత్తీర్ణత సాధించగా, మొదటి సంవత్సరంలో 21శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణ తెలిపారు.

« మానవపాడు మండలకేంద్రంలోని శ్రీగంగు వెంకటకృష్ణారెడ్డి కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో ధృవతార ఎంపీసీలో 930 మార్కులు, మొదటి సంవత్సరంలో మల్లీశ్వరి బైపీసీ 421 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు.

కేజీబీవీలో మొదటి సంవత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూలో ఉషారాణి 463 మార్కులు, ఉమామహేశ్వరి 458 మార్కులు, మానస 457మార్కులు సాధించారు.

« ఉండవెల్లి మండలంలోని మైనార్టీ గురుకులాల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో సమ్రీన్ 480, హెచ్‌ఈసీలో ఆస్రా 488 రాణించారు. ద్వితీయ సంవత్సరం సీఈసీలో రుఖియా 948, హెచ్‌ఈసీలో షాహీన్ 941 మార్కులు రాణించారు. పుల్లూరు గురుకులంలో ఎంపీసీ మొదటి ఏడాదిలో మానసా 460 మార్కులు, బైపీసీలో బింగి యశోద 430 మార్కులు, రెండో ఏడాది ఎంపీసీలో నాగమణి 985 మార్కులు, బైపీసీలో 987 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ దేవానందం తెలిపారు.

« ఎర్రవల్లి మండల పరిధిలోని బీచుపల్లి గురుకుల కళాశాలలో సీనియర్ ఎంపీసీ విభాగంలో కె. శివకుమార్ 989, వై.రఘు 984, సీనియర్ బైపీసీలో ఎం.భరత్ 985, ఎస్.ప్రదీప్ 974 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీలో ఎం.మోహన్ కుమార్ 466, ఆర్.జశ్వంత్ 466, జూనియర్ బైపీసీలో ఈ.నరేష్‌గౌడ్ 436, ఎ. సంతోష్ 435 మార్కులను సాధించారు. అదే విధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 62.16 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 73.3 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

« వడ్డేపల్లి కేజీబీవీ జూనియర్ కళాశాలలో 82 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గోపిక 962 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది.

« ఇటిక్యాల గురుకుల కళాశాలో సీనియర్ ఎంపీసీ విభాగంలో జశ్వంత్ 924, సీనియర్ బైపీసీ విభాగంలో వినయ్ కుమార్ 967 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీలో భరత్ 442, జూనియర్ బైపీసీలో గౌరి శంకర్ 420 మార్కులతో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ సురేష్ తెలిపారు.

« అయిజ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి సతీష్ ఎంపీసీలో 981 మార్కులు, ప్రథమ సంవత్సరంలో విద్యార్థిని శిరీష 463 సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది.

« సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 98.4 శాతం ఉత్తీర్ణతను సాధించారు. మొదటి సంవత్సరంలో 87.5 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 64 శాతం, మొదటి సంవత్సరంలో 45 శాతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బాలో భవాని 950 మార్కులు, బుజ్జి 965 మార్కులు, సుష్మిత 430 మార్కులు, బోయ సుజాత 446 మార్కులు సాధించినట్లు ఎస్‌ఓ గోపిలత తెలిపారు. గురుకులంలో పౌర్ణమి 986 మార్కులు, మమత 986 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

« మహాత్మా జ్యోతిబాపూలే కళాశాల లో ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సర విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 984 సి. బాలరాజు, బైపీసీలో 961 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 484 మార్కులతో విజయరాణి, ఎంపీసీ విభాగంలో 443 మార్కు లు ఈరన్న, బైపీసీ విభాగంలో 418 మార్కులతో అనీంద్ర, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 952 మార్కులతో కిషోర్ ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు తెలిపారు.

వివాదాల పరిష్కారంలో కీలకపాత్ర



ఇటిక్యాలలో భూభారతిపై అవగాహన కల్పిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

ఇటిక్యాల: ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి ఆర్.ఓ.ఆర్ చట్టం, భూ వివాదాలను సత్వరంగా పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. మంగవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. రైతుల భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కు కల్పించడంతో పాటు భూ సంబందిత వివాదాలను పూర్తిగా నివారించేలా ప్రభుత్వం అనేక కీలక అంశాలను సమన్వయపరిచి నూతన భూభారతి ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ధరణి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం భూభారతి అనే నూతన వ్యవస్థను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డెప్ప, వైస్ చైర్మన్ కుమార్, తహసీల్దార్ భద్రప్ప, ఎంపీడీఓ అజార్ మొహియుద్దీన్, రైతులు పాల్గొన్నారు.

మానవపాడు: భూభారతి చట్టం ద్వారా 90 శాతం మండల స్థాయిలోనే సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుందని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ న్నారు. మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. అధికార వికేంద్రీకరణతో తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాల్లో భూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జోషిశ్రీనివాస్‌శర్మ, ఎంపీడీఓ భాస్కర్, ఎస్‌ఐ చంద్రకాంత్, డిప్యూటీ తహసీల్దార్ ధరణిషా, ఆర్‌ఐ గురురాజ్ అధికారులు, ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు విరాళం



అయిజ: మండలంలోని ఈడుగోనిపల్లి ఎంపీహెచ్‌ఎస్ పాఠశాలకు బీఆర్‌ఎస్ నాయకుడు సంకాపురం రాముడు రూ.64 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున విద్యార్థులు చదువులో వెనుకబడిపోతున్నారని వాపోయారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని అదనంగా విద్యా వలంటీర్ల గౌరవ వేతనం కోసం గత ఐదు సంవత్సరాల నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

గద్వాలటౌన్: బాటసారుల దాహార్తి తీర్చాలనే ఉద్దేశంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు వెంకటరాజారెడ్డి ప్రారంభించారు. మంగళవారం స్థానిక టీటీడీ కల్యాణ మండపం ఎదుట రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణరెడ్డి, నరేందర్‌రెడ్డి, రంగారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి



శాంతినగర్: వడ్డేపల్లి మండల పరిధిలోని కోయిల్‌దిన్నె రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని ఎంపీడీఓ రామకృష్ణకు బీజేపీ నాయకులు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. నిత్యం వందల సంఖ్యలో జాతీయ రహదారికి వెళ్లే రోడ్డు గుంతలమయమై ప్రయాణానికి నరకంగా మారిందన్నారు. వెంటనే బీటీ వేసి మరమ్మతులు చేపట్టాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక

మానవపాడు: గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తున్నామని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్‌శర్మ, మండల అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మంగళవారం నూతన కమిటీని ఎనుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీ సమావేశం



ఇటిక్యాల: ప్రతి మండలడంలో 45 మందితో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు దేవదాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉదండాపురంలో మండలాధ్యక్షుడు షేక్ అబ్దులా ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తిమ్మారెడ్డి, రామకృష్ణ, మునీందర్‌రెడ్డి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన



శాంతినగర్: బెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జూలెకల్ గ్రామానికి చెందిన యువకులు మంగళవారం కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. హిందువులపై దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. అనంతరం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో బ్యానర్ ఏర్పాటు చేసి కొవ్వొత్తులు వెలిగించి నిరసన చేపట్టారు.

చిన్నారుల భవిష్యత్‌పై దృష్టి పెట్టాలి



రాజోళి: ప్రతి తల్లిదండ్రి చిన్నారుల భవిష్యత్‌పై దృష్టి పెట్టాలని, దాని కోసం నిరంతరం శ్రమించాలని చైల్డ్ వెల్ఫేర్ ఓఆర్‌డబ్ల్యూ లక్ష్మీదేవి అన్నారు. మండలంలోని మాన్‌దొడ్డి గ్రామంలో మంగళవారం ఆమె కూలీలు, గ్రామస్తులకు బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలల కోసం ప్రత్యేకంగా హక్కులు ఉన్నాయన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలన్నారు. కేవలం విద్యతో మాత్రమే సమాజంలో మార్పు సాధ్యమన్నారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు కూలీలకు ఓఆర్‌ఎస్ పాకెట్లు అందచేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అదనపు గదులు నిర్మించాలి



గట్టు: మండల పరిధిలోని అంతంపల్లి ప్రాథమిక పాఠశాలలో అదనపు గదులు నిర్మించాలని విద్యార్థులు మంగళవారం గ్రామ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. మొత్తం 172 మంది విద్యార్థులకు గాను 5 గదులు మాత్రమే ఉన్నట్లు తెలిపారు. గదులు చాలక ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఝూన్సీ లక్ష్మీబాయి కమిటీ అధ్యక్షురాలు వైష్ణవి, సభ్యులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం అందాలి

మల్దకల్: పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించాలని గద్వాల సీఐ టంగుటూరు శ్రీను అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సీఐ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. కేసుల విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామాల్లో పేకాట, కోడిపందేలు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ నందికర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర వాలీబాల్ పోటీలు ప్రారంభం

మానవపాడు: మండల కేంద్రంలో ఈదమ్మ పండుగ సందర్భంగా మంగళవారం అంతర్రాష్ట్ర వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎస్‌ఐ చంద్రకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వేణుగోపాల్, ఈరన్న, రవి, శ్రీను, కాశీ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో ఆర్థిక సాయం



అలంపూర్: వివేకానంద యూత్ సొసైటీ సభ్యులు దాతల సహకారంతో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఒకరికి ఆర్థిక సాయం అందించారు. అలంపూర్ మున్సిపాలిటీకి చెందిన అంజికి వివేకానంద యూత్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం రూ. 40,250 ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అవగాహన ర్యాలీ

అయిజ: ధరిత్రీ దినోత్సవం సందర్భంగా మండలంలోని తొత్తినోనిదొడ్డి గ్రామంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. కాలుష్యం నుంచి భూమిని కాపాడుకోవాలని, పంటలను పండించేందుకు రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు తక్కువగా వాడాలని కోరారు. చెట్లను విరివిగా పెంచాలని, భూగర్భ జలాలు పరిమితింగా వాడుకోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

గట్టు: బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు అన్ని గ్రామాల నుంచి భారీగా ప్రజలు తరలి రావాలని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం గొర్లఖాన్‌దొడ్డి, ఆరగిద్ద, చాగదోన, అంతంపల్లి గ్రామాల్లో వారు జన సమీకరణ కోసం సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాముడు, గోవిందు, తిమ్మప్పగౌడ్, కర్రెప్ప, వీరేష్, మద్దిలేటి, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు సిద్ధంగా ఉంచాలి

గట్టు: ఫర్టిలైజర్ యజమానులు వానాకాలం నాటికి ఎరువులు సిద్ధంగా ఉంచాలని వ్యవసాయ అధికారి హనుమంతురెడ్డి అన్నారు. మంగళవారం గొర్లఖాన్‌దొడ్డి రైతు వేదికలో వివిధ గ్రామాల్లోని ఎరువుల దుకాణదారులు, విత్తన విక్రయదారులతో సమావేశం నిర్వహించారు. నిల్వ ఉన్న ఎరువులు, విత్తనాలకు తప్పనిసరిగా రికార్డులో నమోదు చేయాలన్నారు. ఈ–పాస్ మిషన్‌లో రైతుల ఆధార్ వివరాలు నమోదు చేసుకున్న తర్వాతే ఎరువులు విక్రయించాలన్నారు. తప్పని సరిగా రశీదు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన దుకాణ దారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

అయిజ: ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ప్రభుత్వం విధించిన నిబంధనలు తప్పకుండా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎంఈఓ రాములు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నోట్‌బుక్స్, బూట్లు, బెల్టులు తదితర వస్తువులు విక్రయిస్తే పాఠశాలల అనుమతులను రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

టీకాలు తప్పనిసరిగా వేయించాలి

ధరూరు: పశువుల యజమానలు జీవాలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశు వైద్య అధికారి వెంకటరాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నర్సన్‌దొడ్డి, ఎములోనిపల్లి, జాంపల్లి గ్రామాల్లో పశువులకు సిబ్బందితో కలిసి గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ప్రభుత్వం ఉచితంగా వేయిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 16 నుంచి మే 15 వరకు టీకా పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది రంగస్వామి, రషీద్, పవన్ కుమార్, రాఘవేంద్ర, లనిల్, ముస్తాక్, మురళి, మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలపై అవగాహన



మాచర్ల ఉన్నత పాఠశాలను సందర్శించిన బల్గెర విద్యార్థులు

ఉండవెల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సందర్శనలో భాగంగా ప్రైమరీ పాఠశాలకు చెందిన 5, 7వ తరగతి విద్యార్థులకు ట్విన్నింగ్ స్కూల్స్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ల్యాబ్, గదులు, కంప్యూటర్లు, తదితర పరికరాల గురించి వివరించారు. అనంతరం ధరిత్రీ దినోత్సవం సందర్భంగా చెట్లకు క్యూర్ కోడ్‌ను ఏర్పాటు చేసి ఎకో క్లబ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు హేమలత, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

గట్టు: మండల పరిధిలోని మాచర్ల ఉన్నత పాఠశాలలను బల్గెర, మాచర్ల గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం సందర్శించారు. సమగ్ర శిక్ష అభియాన్, జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

హాజరు శాతం పెరిగేలా కృషి చేయాలి



కొత్తపాలెంలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంఈఓ రవీంద్రబాబు

ధరూరు: విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని ఎంఈఓ రవీంద్రబాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తపాలెం ఎంపీహెచ్‌ఎస్, కోతులగిద్ద ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి డ్రాప్ ఔట్ పిల్లలను బడికి తీసుకురావడంతో పాటు పాఠశాలకు వస్తున్న విద్యార్థుల హాజరు శాతాన్ని మరింత పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఎస్‌ఏ– 2 మార్కులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలి



ఇటిక్యాలలో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీడీపీఓ సుజాత

గట్టు: బాల బాలికలందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలని మల్దకల్ ప్రాజెక్ట్ సీడీపీఓ హేమలత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా శిశు సంక్షేమ శాఖ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, రక్త హీనత, పౌష్టికాహార లోపం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీపీఎస్ కౌన్సిలర్ సురేష్, సాంస్కృతిక సారథి కళాకారులు రాహుల్, కేశవులు, స్వామి, భూపతి, హజరత్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, కిషోర బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోషకాహారం.. ఆరోగ్యానికి సహకారం

ఇటిక్యాల: గర్భిణులు, బాలింతలు చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎంతో ముఖ్యమని సీడీపీఓ సుజాత అన్నారు. మండల కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి పోషకాహార ప్రాముఖ్యత గురించి వివరించారు. కిశోర బాలికలు రక్త హీనతకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పరమేశ్వరి, జయమ్మ, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హజ్‌యాత్రికులకు వ్యాక్సినేషన్ క్యాంప్



యాత్రికులకు వ్యాక్సినేషన్ వేస్తున్న జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు

స్టేషన్ మహబూబ్‌నగర్: ఈ ఏడాది పవిత్రహజ్‌కు వెళ్తున్న జిల్లా యాత్రికులకు మంగళవారం జిల్లా కేంద్రంలోని జేజేఆర్ గార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో వ్యాక్సినేషన్ క్యాంప్ నిర్వహించారు. 204 మంది యాత్రికులకు వ్యాక్సినేషన్ అందజేశారు. జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు మహమూద్‌అలీ మాట్లాడుతూ ఈ ఏడాది సొసైటీ ఆధ్వర్యంలో హజ్‌యాత్రికులకు యాత్రపై సంపూర్ణ అవగాహన కోసం శిక్షణా శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఐఓ డాక్టర్ పద్మజా, డాక్టర్ రఫిక్, డాక్టర్ అబ్దుల్, డాక్టర్ శివకుమార్, డాక్టర్ గౌతమి, డాక్టర్ అబ్దుల్ సమీ, డాక్టర్ ముబషిర్ హుస్సేన్, డాక్టర్ మహ్మద్ నవాజ్, డాక్టర్ ఆయేషా తంజిలా, డాక్టర్ అజ్మిరి సుల్తానా, డాక్టర్ ఎండీ.ఆరిఫ్‌తో పాటు జిల్లా హజ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎండీ మేరాజుద్దీన్, రవూఫ్ పాష, సత్తార్, మహ్మద్ రఫిక్, ఖాజా నిజాముద్దీన్, మహ్మద్ ఫైజొద్దీన్, సయ్యద్‌నిజాముద్దీన్, అహ్మద్ పటేల్, రజాక్, నుస్రత్, ఎండీ ఇలియాజ్, ఎండీ మూసా, సిరాజుద్దీన్, రఫిక్ ఉర్ రెహమాన్, ఎండీ అర్షద్ అలీపాల్గొన్నారు.